




# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 174

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

మంగళవారం 21 నవంబరు 2023


## బాధితులను ఆదుకోండి

● విశాఖ ప్రమాదంపై సీఎం జగన్ ఆరా



**గుంటూరు,కలంకౌంటర్ :** విశాఖపట్నంలో ఫిషింగ్ హార్బర్‌లో బోట్లు దగ్ధమైన ఘటనపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో బాధితులను ఆదుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. ప్రమాదంపై లోతైన దర్యాప్తు జరిపి కారణాలు వెలికి తీయాలని ఆదేశించారు. మంత్రి సీదిరి అప్పలరాజును ఘటనాస్థలానికి వెళ్లాలని సూచించారు. బోట్లు కోల్పోయిన మత్స్యకారులకు అండగా ఉండాలని, తగిన విధంగా వారికి సహాయం చేయాలని వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. కాగా విశాఖ ఫిషింగ్ హర్బర్‌లో భారీ అగ్ని ప్రమాద ఘటన చోటుచేసుకుంది. ఆదివారం అర్ధరాత్రి ఓ బోటులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ అగ్నిప్రమాదంలో 40కి పైగా బోట్లు కాలిపోయినట్లు స్థానికులు చెబుతున్నారు. భారీగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నారు. దీంతో మత్స్యకారుల కుటుంబాలలో విషాదం నెలకొంది. విశాఖపట్నంలో ఫిషింగ్ హార్బర్‌లో బోట్ల దగ్ధం ఘటనపై లోతైన దర్యాప్తు జరిపి కారణాలు వెలికితీయాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఆదివారం రాత్రి విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో 40కి పైగా బోట్లు కాలిపోయినట్లు స్థానికులు చెబుతున్నారు. భారీగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు తెలుస్తుంది. దీనిపై సోమవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పందించారు. విశాఖపట్నంలో ఫిషింగ్ హార్బర్‌లో బోట్లు దగ్ధమైన ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో బాధితులను ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదంపై లోతైన దర్యాప్తు జరిపి కారణాలు వెలికితీయాలని, మంత్రి సీదిరి అప్పలరాజును ఘటనాస్థలానికి వెళ్లాలని సూచించారు. బోట్లు కోల్పోయిన మత్స్యకారులకు అండగా ఉండాలని, తగిన విధంగా వారికి సహాయం చేయాలని వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు.




## కలంకౌంటర్ ఈ–పేపర్ ను ఆధరించండి

● మాజీ రాజ్యసభ సభ్యులు టి జీ వెంకటేష్



**ఒంగోలు,కలంకౌంటర్ :** రాబోయే డిజిటల్ మీడియా యుగం దృష్టిలో పెట్టుకుని కలం కౌంటర్ ఈ – పేపర్ ప్రారంభించడం ముం దు చూపుకు నిదర్శనం అని, విశ్వసనీయత తో వార్త లు అందిస్తున్న కలం కౌంటర్ ఈ – పేపర్ ను ఆధరించాలని మాజీ రాజ్యసభ సభ్యులు, ప్రముఖ పారిశ్రామిక వేత్త టి జీ వెంకటేష్ అన్నారు. సోమవారం ఒంగోలు లో కలం కౌంటర్ ఈ – పేపర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠకులకు నచ్చే కంటెంట్ ఇవ్వడం తో పాటు విశ్వసనీయత తో మీడియా రంగంలో సాగుతున్న కలం కౌంటర్ పత్రిక అధినేత రవికుమార్, పాత్రికేయులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల తరపున పనిచేయడంతో పాటు దేశం కోసం కూడా పత్రికలు ప్రత్యేక కథనాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ప్రకాశం జిల్లా ఇంచార్జి చెక్కా వెంకట కేశవరావు పాల్గొన్నారు.




# కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన బండి రామకృష్ణ,టిడిపి నాయకులు



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ ఆధ్వర్యంలో జనసేన టిడిపి నాయకులు జిల్లా కలెక్టర్ కు ఈరోజు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బండి రామకృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో రాజుపేట నేషనల్ కాలేజీ నుండి ఎస్.ఎన్. గొల్లపాలెం వెళ్లే రోడ్డు శారద నగర్ నుండి నుండి పోలాటి తిప్ప, కోన, పల్లె తుమ్మలపాలెం, కృష్ణా యూనివర్సిటీ రుద్రవరం. దిగువనున్న గ్రామాల రహదారి చిన్నాపురం నుండి దిగవనున్న పలు గ్రామాల రహదారులు పూర్తిగా ధ్వంసమై రాకపోకలకు తీవ్ర అసౌకర్యం గా వాహనాలకు ,ప్రయాణికులకు, పాదచారులకు ప్రమాద భరితంగా ఉన్నాయని తెలిపామన్నారు ఇవన్నీ నూతన రోడ్లు నిర్మించాలని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామని సానుకూలంగా స్పందించిన కలెక్టర్ త్వరలోనే రోడ్ల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చినట్టు రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి శ్రేణులు గడ్డం రాజు, గళ్ళ తిమోతి,వంపు గడవల చౌదరి, ఇలియాస్ భాష, కాంతారావు, పినిశెట్టి నాగఛాయాదేవి, లంకి శెట్టి నీరజ,గోపు సత్యనారాయణ, లంకె నారాయణ ప్రసాద్, పంచ పరవాలకాశీ విశ్వనాథ్, కర్రీ మహేష్ ,శాయనశివ, పుప్పాల ప్రసాద్, సుశీల, గంపల భవాని, ఈవనమణి బాబు,సుదర్శన్, వేణు,చిరంజీవి గంపల కృష్ణ,వాసు,కొండ మేస్త్రి,భాషి తదితరులు పాల్గొన్నారు

# సిటీ కేబుల్ జర్నలిస్ట్ కల్లేపల్లి చంద్రాకు ఘనంగా నివాళులర్పించిన జర్నలిస్టులు



**మోపిదేవి,కలంకౌంటర్ :** మోపిదేవి ప్రధాన సెంటర్ నందు అవనిగడ్డ నియోజకవర్గం సిటీ కేబుల్ లో గత 15 సంవత్సరాలుగా జర్నలిస్ట్ వృత్తిలో ఉండి కొన్ని రోజుల క్రితం మరణించిన కల్లేపల్లి చంద్ర చిత్రపటానికి మోపిదేవి జర్నలిస్ట్ యూనియన్ తరపున ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి అవనిగడ్డ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పుట్టి శ్రీనివాసరావు, అధ్యక్షత వహించారు. దివి సారంగపని చంద్ర చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు సాక్షి సుబ్రహ్మణ్యం, అజయ్ కుమార్, రాజ్ కళ్యాణ్, టీవీ9 ప్రతినిధి, తులసి, ఈటీవీ కృష్ణమూర్తి, ప్రింట్ మీడియా మిత్రులు, కందుల సీతారామయ్య , ఉప్పల సుబ్బారావు, కొండపల్లి శ్రీనివాసరావు, లక్షణ బాబు, మూర్తి , అజంతా శ్రీను, రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకున్న తాతినేని పద్మావతి



**మోపిదేవి,కలంకౌంటర్ :** మోపిదేవిలో భక్తుల చేత విశేష పూజలు అందుకుంటున్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని కేడీసీసీ బ్యాంకు చైర్మన్, ఆర్టీసీ జోనల్ చైర్మన్ తాతినేని పద్మావతి దర్శించుకున్నారు. దేవస్థానానికి వచ్చిన పద్మావతి ఆలయ ఆవరణలో గల నాగ పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం చైర్మన్ పద్మావతి శ్రీ స్వామి వారిని దర్శించుకొనగా, ఆలయ పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పద్మావతిని ఆలయ సూపరినెండెంట్ బొప్పన సత్యనారాయణ ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమములో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నందిగం అభిషేక రావు, సీనియర్ నాయకులు కామిశెట్టి శివనాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో తండ్రి విజయం కోసం తనయుడు బైక్ ర్యాలీ



**మధిర,కలంకౌంటర్ :** సీఎల్పీ నేత, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క విజయాన్ని కాంక్షిస్తూ తనయుడు మల్లు విక్రమాదిత్య భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. సోమవారం ఆత్కూరు క్రాస్ రోడ్డు వద్ద సూర్య విక్రమాదిత్య బైక్ ర్యాలీని తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామనాథం, సిపిఐ నాయకులు బెజవాడ రవి ప్రారంభించారు. అనంతరం మధిర పట్టణంలోని అన్ని ప్రధాన కూడళ్ళలో బైక్ ర్యాలీ నిర్వహించి బట్టి విక్రమార్కను గెలిపించాలని నినాదించారు.మధిర మండలంలోని 27 గ్రామాల్లో బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు సూర్య విక్రమాదిత్య తెలిపారు.మధిర కాంగ్రెస్ అభ్యర్థి భట్టి విక్రమార్కను గెలిపించాలని తనయుడు చేస్తున్న బైక్ ర్యాలీకి అపూర్వ స్పందన లభించింది. ఈ బైక్ ర్యాలీలో కాంగ్రెస్, తెలుగుదేశం, సిపిఐ, వైఎస్ఆర్టిపి కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు..

**●ముఖ్యఅతిథిగా ప్రపంచ ప్రఖ్యాత సువార్తికులు పాల్ దినకరన్ ● శాసనసభ్యులు మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి**



**బాపట్ల,కలంకౌంటర్ :** జిల్లా కేంద్రం బాపట్ల పట్టణంలో డిసెంబర్ 17వ తేదీన కోన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు నిర్వహించనున్నట్లు బాపట్ల శాసనసభ్యులు మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి తెలియజేశారు. సోమవారం కోన చాంబర్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 17వ తేదీన ఏబీయంగ్రౌండ్స్ లో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడానికి నిశ్చయించామని ఈ వేడుకలకు ప్రపంచ ప్రఖ్యాత సువార్తికులు డాక్టర్ పాల్ దినకరన్ ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నారన్నారు. గత 20 సంవత్సరాల కాలంలో విజయవాడ పరిసర ప్రాంతాల్లో ఆయన సువార్త సభలకు విచ్చేసింది లేదన్నారు. మూడు సంవత్సరాల నుంచి ఆయన కోసం ప్రయత్నాలు చేస్తూ ఉండగా దేవుని కృపను బట్టి బాపట్ల నూతన జిల్లాగా ఏర్పడిన తర్వాత ఈ సంవత్సరానికి ఆయన తీసుకురావడానికి వీలు కలిగిందన్నారు. 17వ తేదీన గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు నిర్వహించిన అనంతరం 18వ తేదీన సేవకుల కూడికతో పాటు ప్రత్యేక స్వస్థత ప్రార్థనలు నిర్వహిస్తామన్నారు. ఇది కులాలు మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఈ గ్రాండ్ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అంతేకాకుండా గత కొన్ని సంవత్సరాల నుంచి బాపట్ల నియోజకవర్గంలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు జరపటం అనే ఒక ఆనవాయితీని శాసనసభ్యులు కోన రఘుపతి మొదలు పెట్టారని,దానినే ఇప్పుడు అందరూ నాయకులు ఫాలో అవుతున్నారని బాపట్ల పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు తెలియజేశారు. ఏదైనా ఒక మంచి ఆనవాయితీని తీసుకురావాలి అంటే అది కేవలం కోన రఘుపతి కే సాధ్యం అన్నారు. దీనిపై ఇంకా పూర్తిస్థాయి వివరాలు రాబోయే రోజుల్లో తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాఘవరెడ్డి, వైసీపీ నాయకులు వద్దిముక్కల డేవిడ్, మని భూషణ్,మాల్యాద్రి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గవిని కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సభను విజయవంతం చేయాలి

**● మధిర లో కమల్ రాజు దే విజయం ● మధిరలో ఓటు అడిగే హక్కు బిఆర్ఎస్ కే ఉంది: ఎంపీ నామ**



**మధిర,కలంకౌంటర్ :** మధిర అసెంబ్లీ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు విజయాన్ని కాంక్షిస్తూ ఈ నెల 21వ తేదీన మధిర పట్టణంలో జరగనున్న బీఆర్ఎస్ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం చేయాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు బిఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత నామా నాగేశ్వరరావు జిల్లా పరిషత్ చైర్మన్ బిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం సభ వేదిక వద్ద ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు భారీ శ్రేణులు బిఆర్ఎస్ కార్యకర్తలు తరలిరావాలన్నారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మధిర తో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 100 స్థానాల్లో బిఆర్ఎస్ ఘన విజయం సాధించి మూడోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతారన్నారు. ముఖ్యమంత్రి అమలు చేసిన అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలోనే అగ్రగామిగా నిలిచాయన్నారు. రైతుబంధు, రైతు బీమా, రైతులకు 24 గంటలు విద్యుత్తు, దళిత బంధు, తదితర పథకాలు అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరాయని వారు తెలిపారు .ఈ కార్యక్రమంలో డిసిసిబి జిల్లా ఉపాధ్యక్షులు దొండపాటి వెంకటేశ్వరరావు బిఆర్ఎస్ యూత్ జిల్లా అధ్యక్షుడు చింతనిప్పు కృష్ణ చైతన్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు చిత్తారి నాగేశ్వరావు, రంగి శెట్టి కోటేశ్వరరావు, మొండితోక జయకర్ రావూరి శ్రీనివాసరావు కనుమూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సభ



**పిడుగురాళ్ల,పల్నాడు జిల్లా,కలంకౌంటర్ :** మండల కేంద్రమైన మాచవరం శాఖా గ్రంథాలయం లో 56 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవముల ముగింపు సభ సోమవారం నిర్వ హించారు ఈ సభకు మాచవరం ఎంపీపీ దారం అమ్ములమ్మ లక్ష్మీరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనం మంచి అలవాటని ప్రతి ఒక్కరు పుస్తక పఠనాన్ని తప్పక చదవాలన్నారు గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలని, గ్రంథాలయాలలో ఉన్న పుస్తకాలు చదవటం ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవడం జరుగుతుందని, గ్రంథాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు సిహెచ్ గురవయ్య, తురకపాలెం ప్రధానోపాధ్యాయురాలు ఏజీ విజయలక్ష్మి, స్కాలర్స్ పాఠశాల ప్రిన్సిపల్ జై కృష్ణ , జిల్లా పరిషత్తు పాఠశాల ఉపాధ్యాయులు షేక్ బుడే సాహెబ్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా విద్యార్థులకు పోటీలో నిర్వహించటం జరిగిందని, పోటీలలో గెలిచిన విద్యార్థులకు విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసినట్లు గ్రంథాలయ అధికారి సుజాత తెలిపారు ..

# ఆన్ ది జాబ్ ట్రైనింగ్





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** స్థానిక లేడీ యాంప్తిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మొదటి, రెండవ సంవత్సరం ఒకేషనల్ విద్యార్థినులకు ఆన్ ది జాబ్ ట్రైనింగ్ ప్రారంభమయ్యింది. ఎకౌంటింగ్ అండ్ టాక్సేషన్ విభాగం విద్యార్థులకు కృష్ణా జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్, మరియు వాణిజ్య శాఖ కార్యాలయంలో, ఆఫీస్ అసిస్టెంట్ షిప్ విద్యార్థులకు మండల అభివృద్ధి శాఖ అధికారి కార్యాలయంలో, కంప్యూటర్ సైన్స్ విభాగం విద్యార్థులకు జిల్లా పరిషత్ మరియు బీసీ కార్పొరేషన్ నందు పారామెడికల్ విద్యార్థులకు మచిలీపట్నంలో ఉన్న ఆరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో శిక్షణ పొందేందుకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు అని, శిక్షణ 31 పని దినాలు ఉంటాయని కళాశాల ప్రిన్సిపల్ అయినంపూడి ఆనంద్ కుమార్ తెలిపారు. మొదటిరోజు కృష్ణాజిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ సీఈవో శ్యాం మనోహర్ మరియు జనరల్ మేనేజర్ చంద్రశేఖర్ విద్యార్థులకు కార్యక్రమం పై అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని 31 రోజులు పాటు మా కార్యాలయానికి విచ్చేసిన 40 మంది విద్యార్థులకు ప్రోగ్రాం షెడ్యూల్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు లంకి శెట్టి హరిబాబు మున్వర్ విద్యార్థులు పాల్గొన్నారు

# వట్టి మాటలు కట్టిపెట్టి గట్టిమేలు తలపెట్టవోయ్ అన్న నానుడికి నిదర్శనం జగనన్న

**● జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ ఉద్ఘాటించారు.**



**కందుకూరు,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం లో భాగంగా స్థానిక సచివాలయం శ్రీనగర్ కాలనీలో జరిగిన సభలో జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పరిపాలన వట్టి మాటలు కాకుండా పేదరికంలో మగ్గుతున్న ప్రజలకు స్వాంతన చేకూరుస్తుంది సంక్షేమం అభివృద్ధి కోసం జగనన్న శ్రీనగర్ కాలనీలో సచివాలయం పరిధిలో డిబిటి ద్వారా ఇరవై ఒక లక్షల ఇరవై ఐదు వేల ఏడువందల అరవై రూపాయలు, నాన్ డిబిటి ద్వారా ఎనిమిది కోట్ల యాభై తొమ్మిది లక్షల అరవై ఆరు వేల మూడు వందల ముప్పై తొమ్మిది రూపాయలు,నాడు నేడు కార్యక్రమం క్రింద డెభై ఎనిమిది లక్షలు, రోడ్లు డ్రైనేజీ కాలువలకు కోటి ఎనభై లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది వట్టి మాటలు కట్టిపెట్టి గట్టిమేలు తలపెట్టవోయ్ అన్న నానుడికి ఇంత కన్నా నిదర్శనం ఏముంటుంది అని అన్నారు. జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను కందుకూరు పట్టణంలో శాసనసభ్యులు మానుగుంట మహిధరరెడ్డి నాయకత్వంలో మంచి ఫలితాలు వస్తున్నాయి అని అన్నారు. మున్సిపల్ మేనేజర్ చంద్రమోహన్ అధ్యక్షత వహించారు పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ మాట్లాడుతూ సచివాలయం పరిధిలో సంక్షేమ అభివృద్ధి పథకాలను అర్హులైన వారికి అందించడం జరిగింది ప్రజల మోములో ఆనందం వ్యక్తం అవుతోంది అని అన్నారు. ముందుగా సచివాలయం పరిధిలో సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించే బోర్డు ను ఆవిష్కరించారు అనంతరం కాలనీలోని పోలేరమ్మ గుడి దగ్గర జెండా ఆవిష్కరణ చేశారు క్లస్టర్ 1 నందు డోర్ టు డోర్ సందర్శించి ప్రజాతీర్పు కోరారు ఈకార్యక్రమం లో వైయస్సార్ సిపి నేతలు రావులకొల్లు బ్రహ్మానందం గణేషం గంగిరెడ్డి గేరామనోహర్ రేణమాల అయ్యన్న షేక్ మహబూబ్ షేక్ పక్కృద్దీన్ ఆలీ అహ్మద్ షేక్ మస్తాన్ వలీ మల్లిబోయిన శివకృష్ణ యాదవ్ సాధుమాధవ డి.ఆదిలక్ష్మి కామాక్షి వెలిచర్ల రమాదేవి ద్రోణాదుల చైతన్య ఈశ్వరరావు రిజ్వాన్ దేవిశెట్టి రాజేష్ ఆరితోటి కేశమ్మ కసుకుర్తి లక్ష్మయ్య ముప్పరాజుశ్రీను ముప్పరాజుసుభానీ షేక్ హాఫీజ్ రబ్బానీ రసూల్ తదితరులు పాల్గొన్నారు

# పెనుగొండ వాసవి అమ్మవారిని దర్శించుకున్న సింహాద్రి రమేష్ బాబు



**మోపిదేవి,కలంకౌంటర్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన పెనుగొండ శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు దంపతులు

# శతాధిక వృద్ధురాలు మృతి

**మచిలీపట్నం,కలంకౌంటర్ :** శతాదిక వృద్ధురాలు ఉడత్తు అనసూయ మృతి చెందారు. ఆమె మరణం పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. క్రమశిక్షణ, సంస్కృతీ, సాంప్రదాయాలకు ప్రాధాన్యత ఇచ్చి ఆదర్శంగా నిలిచారని పలువురు గుర్తు చేశారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు.

# అబ్దుల్ కలాం విగ్రహానికి అనుమతి ఇవ్వండి



**కందుకూరు,కలంకౌంటర్ :** భారత రత్న చిరస్మరణీయ మాజీ రాష్ట్రపతి స్వర్గీయ APJ అబ్దుల్ కలాం విగ్రహ ఏర్పాటుకు అనుమతి కొరకు కందుకూరు శాసన సభ్యులు మానుగుంట మహీదర్ రెడ్డి కి , కందుకూరు మున్సిపల్ కమీషనర్ ల ను కలిసి వినతి పత్రం అండ జేసిన ఏ పీ జే అబ్దుల్ కలాం కమిటి ముఖ్యులు గోల్డ్ స్మిత్ ముజీబ్ , (BSNL ) సందానీ బాషా ఇతర సభ్యులు

# అయ్యప్ప స్వామి అన్న ప్రసాద భవనానికి రూ 100116/-లు విరాళం

**కందుకూరు,కలంకౌంటర్ :** కనిగిరి రోడ్ లో ఉన్న "శ్రీ అయ్యప్ప స్వామి" గుడి వెనక భాగంలో నూతనంగా నిర్మిస్తున్న అన్న ప్రసాద వితరణ భవనముకు కందుకూరు వాస్తవ్యులు వలేటి.తిరుపతి నాయుడు (అడ్వకేట్) ,వలేటి.ఆంజనేయులు (మాజీ సర్పంచ్ ) వారి కుమారుడైన వలేటి.శ్రీధర్ నాయుడు (అడ్వకేట్), వలేటి.మధుసూదన్ రావు( మారుతి పెర్టిలైజర్స్) అన్నప్రసాద వితరణ భవన నిర్మాణం కొరకు రూ?. 100116/- విరాళము అందించినారు. ఈ సందర్భంగా శ్రీ అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులు మాట్లాడుతూ అన్న ప్రసాద భవన నిర్మాణానికి సహకరించిన వారికి వారి కుటుంబ సభ్యులకి శ్రీ అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉంటాయని అన్నారు.

# కలంకౌంటర్ దినపత్రికకు అరుణాచలేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలి

**● ట్రస్టు ప్రధాన కార్యదర్శి కనమర్లపూడి హరిప్రసాదరావు**



**అరుణాచలం,కలంకౌంటర్ :** కలంకౌంటర్ దినపత్రికకు అరుణాచలేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని , స్వామి వారి ఆశీస్సులతో కలంకౌంటర్ మరింత అభివృద్ధి చెందాలని శ్రీ వాసవి శివగంగా నిత్య అన్నదాన ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి కనమర్లపూడి హరిప్రసాదరావు అన్నారు. అరుణాచలంలోని శ్రీ వాసవి శివగంగా నిత్య అన్నదాన ట్రస్ట్ కార్యాలయంలో కలంకౌంటర్ దినపత్రిక ఈ -పేపర్ ఆవిష్కరించారు.

# వైసీపీలో చేరిన 30 కుటుంబాలు



**పిడుగురాళ్ల,కలంకౌంటర్ :** పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గ పరిధిలోని దాచేపల్లి పట్టణంలోని 6,7,8 వార్డులకు సంబంధించి టీడీపీకి చెందిన 30కుటుంబాలు ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి సమక్షంలో వైస్సార్సీపీలో చేరారు. వీరిని ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి పార్టీ కండువా వేసి స్వాగతించి అభినందించారు.

# కార్తిక సోమవారంతో శ్రీశైలంలో భక్తుల రద్దీ





**శ్రీశైలం,కలంకౌంటర్ :** ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహాక్షేత్రంలో భక్తుల రద్దీ నెల కొంది. కార్తికమాసం మొదటి సోమవారాన్ని పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో శ్రీశైలానికి తరలివచ్చారు. తెల్లవారుజామున 4 గంటల నుంచి భక్తులు శ్రీభ్రమ రాంబ మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు అధిక సంఖ్య లో పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించారు. స్నానఘాట్లు, ఆలయం ఎదుట గంగాధర మండపం, ఆలయ ఉత్తర మాఢవీధుల్లో భక్తులు కార్తిక దీపారాధన చేశారు.

# తెలుగు రాష్ట్రాల ఆలయాల్లో కార్తికశోభ

● నదుల్లో పుణ్యస్నానాలు..శివాలయాల్లో ప్రత్యేకపూజలు





**అమరావతి,కలంకౌంటర్ :** కార్తికశోభతో తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ పుణ్యక్షేత్రాలు, శివాలయాలు కిటకిటలాడాయి. వేకువజాము నుంచే గోదావరి, కృష్ణా నదుల్లో భక్తులు పుణ్యస్నానాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజమహేంద్రవరం, విజయవాడ, శ్రీశైలం, శ్రీకాళహస్తి, భద్రాచలం వేములవాడ తదితర ప్రాంతాల్లో భక్తుల రద్దీ నెలకొంది. నదుల్లో పుణ్యస్నానాల అనంతరం మహిళలు దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. రాజమహేంద్రవరంలోని పుష్కరఘాట్, కోటిలింగాల ఘాట్‌కు వేకువజాము నుంచే భక్తులు తరలివచ్చారు. శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు

# ఆహ్వానం



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ఈ నెల 26 న జరిగే అమీన్ ఫిర్ దర్గా ఉర్సు మహెూత్సవానికి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ అచ్చాభా ని ఉర్సుకు ఆహ్వానించిన కడప అమీన్ దర్గా శిష్య బృందం.





# ఏపీ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం లో పాల్గొన్న ఎం ఎల్ ఏ వెలంపల్లి శ్రీనివాసరావు

-విజయవాడ,కలంకౌంటర్ :





# ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటర్ అవగాహనా కార్యక్రమం




**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు, కలంకౌంటర్, స్థానిక టీ.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ మరియు ఐక్యూఏసి ఆధ్వర్యం లో లిఓటర్ల విద్య మరియు ఎన్నికల భాగస్వామ్యంలి అనే అంశంపై ఓటరు అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సబ్ కలక్టర్ కార్యాలయం నుంచి డిప్యూటీ తాసిల్దార్ శాంసన్ గారు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రసాద్ గారు హాజరై విద్యార్థులకు ఓటరుగా నమోదు కావడానికి కావలసిన అర్హతలు, ఓటరు నమోదు ప్రక్రియ వంటి అంశాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో ఐక్యూఏసి కో-ఆర్డినేటర్, డా. పి రాజగోపాల్ బాబు ప్రసంగిస్తూ ప్రజా ప్రతినిధులు ఎన్నుకునేటప్పుడు పౌరులు చైతన్యవంతంగా వ్యవహరిస్తూ ఓటు హక్కుని వినియోగించుకోవాల్సిందిగా విద్యార్థులకు పిలుపునివ్వడం జరిగింది. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు నరేష్ రాజా ప్రసంగిస్తూ 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులు ఓటరుగా నమోదు చేసుకుని, భావి నాయకులను ఎన్నుకోవడానికి హక్కును పొందాల్సిందిగా కోరడం జరిగింది. కార్యక్రమంలో వైస్- ప్రిన్సిపాల్ డా.ఏడుకొండలు నరేంద్ర, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద ఎత్తున పాలుపంచుకోవడం జరిగింది.

# పుస్తకాలతోనే జ్ఞాన సంపాదన మండల విద్యాశాఖ అధికారి సుబ్బారెడ్డి



**కందుకూరు,కలంకౌంటర్ :** పుస్తకాలను చదవడం ద్వారా అపారమైన జ్ఞానం పొందవచ్చని తద్వారా ఉన్నతమైన పౌరులుగా అభివృద్ధి చెందవచ్చని మండల విద్యాశాఖ అధికారి సుబ్బారెడ్డి అన్నారు స్థానిక గ్రంథాలయంలో జరిగిన గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొని మాట్లాడారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చినిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ ఒక మంచి పుస్తకం కొనుక్కో అదేవిధంగా పుస్తకం హస్తభూషణం , గ్రంధాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని అని పెద్దలు చెప్పిన మాటలను గుర్తుచేసారు.. మంచి పుస్తకాలు చదవడం ద్వారా గొప్ప గొప్ప వ్యక్తులుగా తయారవుతారని విద్యార్థి దశ నుంచే ఈ అలవాటును చేసుకోవాలని కోరారు.. రాష్ట్ర ప్రభుత్వం వారు కూడా లి%షవ శ్రీశీజవ తీముఉఅఅస్త్ర%లి అనే కార్యక్రమం ప్రవేశ పెట్టడం జరిగిందని.. ప్రతిరోజు ఒక పుస్తకం చదవడం ద్వారా విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధించి మంచి అధికారులుగా ఎంపిక అవుతారని కావున ఇప్పటినుంచే ప్రతి ఒక్కరూ గ్రంధాలయానికి వెళ్లి పుస్తకాలు చదివే అలవాటు పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు.. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి, పెద్దలు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీఅంకమ్మ తల్లిని దర్శించుకున్న బోడె రామచంద్ర యాదవ్





**కందుకూరు,కలంకౌంటర్ :** గ్రామ దేవత శ్రీ శ్రీ అంకమ్మ తల్లి ని భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ సోమవారం దర్శించుకున్నారు. విజయవాడ నుంచి పులివెందులకు వెళుతూ కందుకూరు పట్టణంలో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్మించిన శ్రీ శ్రీ అంకమ్మ తల్లి దేవాలయమును సందర్శించాలని బీసీవై పార్టీ నాయకులు విజ్ఞప్తి మేరకు ఆయన అమ్మవారి దేవస్థానానికి వచ్చారు.దేవాలయంలో ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు వేద ఆశీర్వచనం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ అంకమ్మ తల్లి ఆలయం ప్రాచీన ఆలయాలకు దీటుగా నిర్మాణం ఉందని ఆయన అన్నారు. ఆలయంలో శిల్పకళా సౌందర్యం అద్భుతంగా ఉందని అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు కోవూరు సర్పంచ్ ఆవుల మాధవరావు,కొడాలి కోటేశ్వరరావు,ఎనిమిరెడ్డి వెంకటరెడ్డి,సూరం వేణుగోపాల్ రెడ్డి,గాండ్ల శ్రీనివాసరావులు ఆయనకు శాలువా కప్పి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# భగవాన్ సత్య సాయి బాబా వారి 98వ జన్మదినోత్సవ వేడుకలు



**మచిలీపట్నం కల్చరల్,కలంకౌంటర్ :** భగవాన్ సత్య సాయి బాబా వారి 98వ జన్మదినోత్సవ వేడుకలలో భాగంగా సోమవారం భగవాన్ సత్య సేవా సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ వృద్ధాశ్రమంలోని వృద్ధులందరూ ఆరోగ్యంగా ప్రశాంతంగా ఉండాలని ఆకాంక్షిస్తూ శ్రీ సత్య సాయి నామ సంకీర్తనను ఏర్పాటు చేసారు. వృద్ధులందరి చేత సర్వ ధర్మ ప్రార్థనలు చేయించారు. ఈ సందర్భంగా పట్టణ స్టడీ సర్కిల్ సమన్వయకర్త సీఎం ఫణి ప్రశాంత్ మాట్లాడుతూ బాల బాలికలలో నైతిక విలువలు పెంపొందించుటకు, పెద్దల పట్ల గౌరవ భావం కల్పించుటకు స్వచ్ఛంద సంస్థలు వృద్ధాశ్రమంలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సమితి కన్వీనర్ పోతుకూచి ఆంజనేయ కుమార్, తుర్లపాటి గిరీష్ బాబు, గంగాధర్ రావు, శ్రీమతి ఎస్ పండరీబాయి, మైలవరపు అనురాధ, కే జ్యోతి, నడకుదిటి నాగ గాయత్రి పాల్గొన్నారు. అనంతరం వృద్ధులకు నారాయణ సేవ నిర్వహించారు.

# పొన్నలూరు ఎస్ ఐ సాంబయ్య ని కలిసిన జనసేన నాయకులు



**పొన్నలూరు, కలంకౌంటర్ :** ప్రకాశం జిల్లా పొన్నలూరు మండలంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ ఐ సాంబశివయ్య ని మర్యాదపూర్వకంగా కొండపి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్, పిల్లిపోగు పీటర్ బాబు (IT విభాగం అధ్యక్షులు), కర్ణ తిరుమలరెడ్డి(మండల ఉపాధ్యక్షులు), పెయ్యల రవికుమార్ యాదవ్ (మండల ఉపాధ్యక్షులు), సుంకేశ్వరం శ్రీను (మండల కార్యదర్శి), వంగపాటి యశ్వంత్ (మండల జనసేన నాయకులు) ఈరోజు కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



స్థానిక 38 వ డివిజన్ లో ఇటీవల నాళం శాంతకుమారి మరణించడం వలన ముఖ్యమంత్రి ప్రతి నెల అందించుచున్న పెన్షన్ నుండి 100/- లు చొప్పున వసూలు చేసిన పైకం మొత్తంను ఎవరికైనా సమస్య వచ్చినప్పుడు సాయం చేసే క్రమంలో వారి కుటుంబ సభ్యులకు 20 వేలు డివిజన్ ఇంచార్జి ఎస్ ఎన్ . గుప్త, అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ శ్రీకాకోళపు రేణుక రాణి, పచ్చిగోళ్ళ కొండలరావు, వాలంటీర్లు సమక్షంలో అందజేశారు.

-మచిలీపట్నం,కలంకౌంటర్ :

# మున్సిపల్ కమిషనర్ ని ప్రభుత్వానికి సరెండర్ చేయాలి

● మచిలీపట్నం న్యాయవాదుల సంఘం మాజీ అధ్యక్షుడు,లంకిశెట్టి బాలాజీ , తదితరులు జిల్లా కలెక్టర్ కి వినతి



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** గత రెండు సంవత్సరాల నుండి జిల్లా కలెక్టర్ అయిన జిల్లా మెజిస్ట్రేట్ ఉత్తర్వులు అమలు చేయని మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్, మున్సిపల్ కౌన్సిల్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కృష్ణా జిల్లా కలెక్టర్ కు సోమవారం స్పందన కార్యక్రమంలో డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య మెమోరియల్ బిల్డింగ్ సాధన కమిటీ తరఫున కమిటీ ఉపాధ్యక్షులు ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘా లు, భోగరాజు పట్టాభి సీతారామయ్య మెమోరియల్ బిల్డింగ్ సాధన కమిటీ సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసి అనంతరం న్యాయవాది లంకి శెట్టి బాలాజీ మీడియాతో మాట్లాడుతూ. మచిలీపట్నంలో యూనియన్ బ్యాంకు వారు కేటాయించిన 40 కోట్ల రూపాయలతో స్వాతంత్ర సమరయోధుడు, ఆంధ్ర బ్యాంకు వ్యవస్థాపకులు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య మెమోరియల్ బిల్డింగ్ నిర్మాణం నిమిత్తం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మచిలీపట్నం ఎంపీ లెటర్ పై స్వదస్తూరితో స్థలం కేటాయించి ఆ స్థలమునకు ప్రభుత్వ పరంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చిన మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్, కౌన్సిల్ పాలకవర్గం స్వతంత్ర సమరయోధుడిని, మచిలీపట్నం కేంద్రంగా ఆంధ్రాబ్యాంక్ స్థాపించి కుల మతాలకు అతీతంగా ఎంతో మందికి జీవనోపాధి కల్పించిన వ్యక్తి పేరును విస్మరిస్తూ గత రెండు సంవత్సరాల నుండి సదరు అంశాన్ని కౌన్సిల్ అజెండాలో పెట్టకుండా కాలయాపన చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ ఎదుట మచిలీపట్నం ఎంపీ పట్టాభి స్మారక భవనం అంశంపై జిల్లా అభివృద్ధి కమిటీ సమావేశంలో వివరణ కోరిన కూడా మున్సిపల్ నగరపాలక సంస్థ కమిషనర్ ఎంత మాత్రం పట్టించుకోవడంలేదని, బిల్డింగు సాధన కమిటీ సభ్యులు కౌన్సిల్ ఏజెండాలో పెట్టమని పలుమార్లు మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ ను, మేయర్ ను కలిసిన పట్టాభిస్మరక భవనం విషయాన్ని కమిషనర్, పాలకవర్గం సమాధానం చెప్పకుండా గత రెండు సంవత్సరాల నుండి ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పట్టాభి మెమోరియల్ బిల్డింగ్ సాధన కమిటీ సభ్యులు, వేమూరి రామకృష్ణారావు, ఏ ఆర్ కే మూర్తి, పి. వి. ఫణి కుమార్, ప్రముఖ న్యాయవాది, పుప్పాల ప్రసాద్, వి ఎస్ ఎస్ ఆర్ శర్మ, మోపర్తి సుబ్రమణ్యం, జనసేన మచిలీపట్నం నియోజకవర్గం ఇన్చార్జి, బండి రామకృష్ణ, జనసేన నాయకులు, గడ్డం రాజు, వంపుగడల చౌదరి, తెలుగుదేశం పార్టీ నాయకులు, గోపు సత్యనారాయణ, ఎండి ఇలియాస్ పాషా, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పి. కాశీ విశ్వనాథరావు టిడిపి మహిళా నాయకురాలు, లంకి శెట్టి నీరజ తదితరులతోపాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొని జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు.

# స్పందన కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్..

● బాపట్ల జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్.. ● తమ సమస్యలు విన్నవించుకున్నా 73 మంది ఫిర్యాదుదారులు.. ● ఫిర్యాదుదారులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న జిల్లా ఎస్పీ..




**బాపట్ల,కలంకౌంటర్ :** జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, సోమవారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నందు 'స్పందన' కార్యక్రమము నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుండి జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా ఎస్పీ కి స్వయంగా విన్నవించుకున్నారు. ఎస్పీ వారి సమస్యలు క్షుణంగా విని, పిర్యాదులను పరిశీలించి సంబందిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి స్పందన ద్వారా వచ్చిన ఫిర్యాదులపై చట్టపరంగా విచారణ జరిపి, భాదితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. స్పందనలో ఫిర్యాదు చేసిన వ్యక్తి పదేపదే పోలీసు స్టేషన్ ల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు ఉండకూడదని, పోలీస్ అధికారులే స్వయంగా బాదితుల వద్దకు వెళ్ళి ఆ ప్రదేశంలో విచారించి సకాలంలో చట్టపరిధిలో పిర్యాదుల సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం చెయ్యాలని ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగే స్పందన కార్యక్రమంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలు వారి సమస్యలు స్వేచ్ఛగా విన్నవించుకోవచ్చునని, వాటిపై చట్టపరిధిలో విచారణ జరిపి నిర్ణిత గడువులోపు పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తెలిపినారు. ఈ రోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో వివిధ సమస్యలతో 73 మంది ఫిర్యాదుదారులు జిల్లా ఎస్పీకి వారి సమస్యలు విన్నవించుకున్నారు. ఈ స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్ , స్పందన ఇన్స్పెక్టర్ వి.మాలకొండయ్య , సిబ్బంది పాల్గొన్నారు.

# ఒంగోలు వైశ్య భవన్ నందు టీజీకి ఘన సన్మానం



**ఒంగోలు,కలంకౌంటర్ :** ప్రకాశం జిల్లా ,ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఒంగోలులోని వైశ్య భవన్ నందు మాజీ పార్లమెంటు సభ్యులు, ప్రముఖ పారిశ్రామికవేత్త, ఆర్యవైశ్య నాయకులు టీజీ వెంకటేష్ ని ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వైశ్య భవన్ నందు ఘనంగా సన్మానించారు. ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లు ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం జిల్లా అధ్యక్షులు రావూరి రంగ జనార్ధన్, జిల్లా ప్రధాన కార్యదర్శి జలదంకి వెంకటకృష్ణారావు,కోశాధికారి కొత్తూరు శ్రీ రంగనాయకులు,రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు,చలువాది బదరి నారాయణ, రాష్ట్ర మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లపోతు వెంకటేశ్వరావు, మాజీ రాష్ట్ర వాసవి సేవాదల్ ప్రధాన కార్యదర్శి పెనుగొండ శ్రీనివాస్ రావు వాసవి సత్ర సముదాయం గౌరవాధ్యక్షులు శిద్దా నాగేశ్వరరావు, ఒంగోలు ఫ్యాన్సీ గూడ్స్ మర్చంట్ అధ్యక్షులు కూరపాటి సత్యనారాయణ, మహాసభ కార్యదర్శి చినిగేపల్లి సురేష్, ఒంగోలు బాబూజీ మార్కెట్ అధ్యక్షులు సత్యనారాయణ, జిల్లా వామ్ అధ్యక్షులు కూరపాటి రమేష్, జిల్లా వాసవి సేవాదల్ అధ్యక్షులు చీదెళ్ళ వేణుగోపాలరావు, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు కొనిజేటి వెంకట సురేష్, మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు, జరుగుమల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోటా కిషోర్, ఆర్యవైశ్య నాయకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు





# కలంకౌంటర్ దినపత్రిక దినదినాభివృద్ధి చెందాలి - ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి





**నెల్లూరు జిల్లా కందుకూరు,కలంకౌంటర్ :** కలం కౌంటర్ దినపత్రిక దిన దినాభివృద్ధి చెందాలని శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు. సోమవారం తన కార్యాలయం నందు కలంకౌంటర్ ఈ -పేపర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిధర్ రెడ్డి మాట్లాడుతూ కలంకౌంటర్ దినపత్రిక నిరంతరం మంచి వార్తలను పాఠకులకు అందిస్తుందని ఆయన అన్నారు. ఇప్పుడు ఒక అడుగు ముందుకు వేసి ఈ పేపర్ ను ప్రారంభించడం సంస్థ అభివృద్ధికి ముందడుగు అని అన్నారు. భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదిగి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని , పత్రిక అధినేత రవికుమార్, జిల్లా ఇంచార్జి చెక్కా వెంకట కేశవరావు, సిబ్బంది కి శాసనసభ్యులు మహీధర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు..

# కలంకౌంటర్ ఈ -పేపర్ ఆవిష్కరణ







**ఒంగోలు,కలంకౌంటర్ :** ఒంగోలు వైశ్య భవన్ లో సోమవారం కలంకౌంటర్ ఈ -పేపర్ ను జిల్లా ఆర్యవైశ్య నాయకులు ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో వాసవి సత్ర సముదాయాల గౌరవాధ్య క్షులు శిద్దా నాగేశ్వరరావు, వ్యాపారవేత్త రావిపూడి లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షులు రావూరి కాశీరంగ జనార్ధన్, ప్రధాన కార్యదర్శి జలదంకి వెంకటకృష్ణారావు, కోశాధికారి కొత్తూరు శ్రీ రంగనాయకులు, ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పల్లపోతు వెంకటేశ్వ ర్లు, రాష్ట్ర మాజీ వాసవి సేవా ప్రధాన కార్యదర్శి పెనుగొండ శ్రీను, మహాసభ కార్యదర్శి చినిగేపల్లి సురేష్, వాసవి సేవా జిల్లా అధ్యక్షులు చీదెళ్ల వేణుగోపాలరావు, యువజన సంఘం అధ్యక్షులు కొణిజేటి వెంకట సురేష్, జరుగుమల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోటా కిషోర్, ఆర్యవైశ్య నాయకులు మురారిశెట్టి స్వామి, మహాత్మా గాంధీ సోషల్ క్లబ్ అధ్యక్షులు పబ్బిశెట్టి శ్రీను పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కో ఆర్డినేటర్ గా కలంకౌంటర్ దినపత్రిక జిల్లా ఇంచార్జి చక్కా వెంకట కేశవరావు వ్యవహారించారు.



# కలంకౌంటర్ ఈ - పేపర్ పాఠకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలవాలి

● వాసవి సత్ర సముదాయాల సంస్థ అధ్యక్షుడు దేవకివెంకటేశ్వర్లు



**కనిగిరి,కలంకౌంటర్ :** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి అనుగ్రహంతో కలంకౌంటర్ దినపత్రిక పాఠకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలవాలని వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు ఆకాంక్షించారు. కనిగిరి తన కార్యాలయంలో కలంకౌంటర్ దినపత్రిక ఈ పేపర్ ని ఆవిష్కరించారు. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో కలంకౌంటర్ దినపత్రిక అతి తక్కువ సమయంలోనే మంచి ప్రజాధరణ పొందిందని దేవకన్నారు. మరో అడుగు ముందుకేసి ఈ -పేపర్ ను ఆవిష్కరించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ పేపర్ వల్ల ప్రపంచంలో ఎక్కడ నుంచైనా కలంకౌంటర్ దినపత్రిక వార్తలను చూడొచ్చని ఆయన అన్నారు. కలంకౌంటర్ దినపత్రిక అధినేత సిహెచ్ రవికుమార్ పాఠకులకు మంచి వార్తలను అందిస్తున్నారని . ఈ సందర్భంగా రవికుమార్ కి, చక్కా కేశవ కి శుభాకాంక్షలు తెలిపారు.

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com